క్లుప్తంగా

ఫ్రీ హోల్డ్ పట్టాల పంపిణీ



ఫ్రీ హోల్డ్ పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాజారామ్, సర్పంచ్ కృష్ణమూర్తి

మాడుగుల: జమ్మిదేవిపేటలో మంగళవారం రైతులకు ఫ్రీ హోల్డ్ పట్టాలను ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ పంపిణీ చేశారు. డి.ఫారం నుంచి ఫ్రీ హోల్డ్‌గా మార్పు చేసి, ఎల్. గవరవరానికి చెందిన 50 మందికి, జె.డి. పేటలో 30 మందికి వీటిని అందజేశారు. దశాబ్దాల తర్వాత తమ భూ సమస్యలు పరిష్కరించి, హక్కు పత్రాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ కోశిరెడ్డి కృష్ణమూర్తి, వీఆర్వో మోసూరి వెంకటరామారావు, పంచాయతీ కార్యదర్శి వెత్సా రమేష్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు



పుత్తడిగైరంపేటలో తాగునీటి బోరు ఏర్పాటు చేస్తున్న నాయకులు

గొలుగొండ: మండలంలో తాగునీటి సమస్య లేకుండా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టారు. పాకలపాడు ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధి కంతారం పంచాయతీ పెసరాడ, పుత్తడిగైరంపేట, పాకలపాడు గ్రామాల్లో మూడు తాగునీటి బోర్లను మంగళవారం ఏర్పాటు చేశారు. వీటికి పాకలపాడు ఎంపీటీసీ యాళ్ల లక్ష్మీదుర్గ నిధులు మంజూరు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజాన పద్మ, పత్తి రమణ, బిడిజాన రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాయుడు, అప్పలనాయుడు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు



పోలీసులు స్వాధనం చేసుకున్న మద్యం సీసాలు

చోడవరం రూరల్: నర్సయ్యపేటలో దండు వరహాలు(40) తన పాన్ షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా, ఎస్ఐ సూర్యనారాయణ తన సిబ్బందితో దాడి చేసినట్టు సీఐ బి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేసినట్టు చెప్పారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు



సీతయ్యపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బుచ్చెయ్యపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని కొత్తకోట సీఐ అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం సీతయ్యపేట, పెదపూడి, ఫంగిడి, గొర్లె పాలెం గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో తమ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని సీఐ కోరారు. బుచ్చెయ్యపేట ఎస్ఐ డి. ఈశ్వరరావు పాల్గొన్నారు.

12 మంది నేత్ర శస్త్రచికిత్సలకు ఎంపిక



కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్టు సంతోషి

కె.కోటపాడు: డి.అగ్రహారంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ పైడినాయుడు ప్రారంభించారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఆప్తాలమిస్టు సంతోషి 63 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 12 మందిని నేత్ర శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని విశాఖ ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్ సంతోషి పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా సీఎం పాలన

- వైఎస్సార్ ఆశయ సాధనకు పార్టీ స్థాపన
- డిప్యూటీ సీఎం బూడి, విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్
- వాడవాడలా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



మాడుగులలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ రాజారామ్, పార్టీ మండలాధ్యక్షుడు రామధర్మజ



బుచ్చెయ్యపేటలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు



కె.కోటపాడులో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేస్తున్న అనురాధ, జగన్‌మోహన్



వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

చీడికాడ: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం జేబీపురంలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరై ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. జై జగన్.. జై బూడి అంటూ నినాదాలు మిన్నంటాయి. పార్టీ శ్రేణుల సమక్షంలో కేకు కట్ చేసి మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబుకు తినిపించారు. పార్టీ సీనియర్ నేత పి.సతీష్‌వర్మ, ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు, నేతలు చుక్కా అప్పలనాయుడు పాల్గొన్నారు.

చోడవరం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు మంగళవారం చోడవరంలో నిర్వహించారు. వెంకన్నపాలెం జంక్షన్ వద్ద మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్టీ పరిశీలకుడు చొక్కాకుల వెంకట్రావు ఘన నివాళులర్పించారు. అంతకు ముందు కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే ధర్మశ్రీ అన్నారు. పార్టీ ఆవిర్భవించి 13 ఏళ్లు గడిచినా అదే ఉత్సాహం, ప్రజా సేవే లక్ష్యంగా అధినేత జగన్ మోహన్‌రెడ్డితోపాటు దిగువ స్థాయి కార్యకర్త వరకూ అందరూ పనిచేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేనన్ని ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్‌దే అన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారిశెట్టి విజయ శ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసు అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగులాపల్లి రాంబాబు, ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, సర్పంచ్‌లు బండి నూకాలమ్మశ్రీను, మొల్లి ఈశ్వరరావు, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, హిస్టరీ అథారిటీ, స్పోర్ట్స్ అథారిటీ కమిటీల డైరెక్టర్ తంగుడుబిల్లి జగ్గారావు, మాజీ జెడ్పీటీసీ బొడ్డేడ సూర్యనారాయణ పాల్గొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో స్థానిక నాయకులు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి సంబరాలు జరిపారు.

నర్సీపట్నం: వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ స్టేడియంలోని డాక్టరు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఒడుదుడుకులు, అడ్డంకులు ఎదుర్కొని పార్టీని విజయ పథంలో నడిపించారన్నారు. ఏ గ్రామం వెళ్లినా తనను ఆదరిస్తున్నారంటే సీఎం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే కారణమన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉన్నీషా బేగం, అర్జున్ వెంకట్రావు, వివిధ ఆలయాల చైర్మన్లు ధనిమిరెడ్డి నాగు, చెరుకూరి సత్యనారాయణ, పార్టీ నాయకులు కర్రి రాంగోపాల్, పెట్ల అప్పలనాయుడు, గవిరెడ్డి స్వామినాయుడు, గవిరెడ్డి శ్రీనువాసరావు, పార్టీ మహిళా విభాగం టౌన్ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, కొణతాల వరలక్ష్మి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, లగుడు స్వామి, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబరు ఆరుగుల్ల రాజుబాబు, కణితి అన్నపూర్ణ, కణితి వాసు పాల్గొన్నారు.

కె.కోటపాడు: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనతోపాటు ప్రజలకు సువర్ణపాలనను అందించేందుకు ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించినట్లు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. మంగళవారం కె.కోటపాడులో పార్టీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గొర్రుపోటు వెంకటరావు, బండారు దేముళ్లు, చీపురుపల్లి అచ్చిబాబు, ఏటుకూరి రాజేష్, దొగ్గ ఉమాశంకర్, ద్వారపూడి శ్రీనివాస్, ఆర్.సింహాచలం నాయుడు, భూపతి కోటి పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: వైఎస్సార్ సీపీ పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం బుచ్చెయ్యపేట, వడ్డాది, సీతయ్యపేట, రాజాం, దిబ్బిడి, గున్నెంపూడి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. బుచ్చెయ్యపేట కోఆపరేటివ్ అధ్యక్షుడు సుంకరి శ్రీను, నాయకులు మీ సేవ అప్పారావు, పాతాళ సత్తిబాబు, జీకే పాల్గొన్నారు.

మాడుగుల: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని చేయాలని ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారామ్, పార్టీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక బస్టాండులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు దేవరాపల్లి శ్రీనివాసరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ యడ్ల కళావతి, ఎంపీటీసీ కుక్కర మహేశ్వరి, పోలిమేర విజయలక్ష్మి, నాయకులు శానాపతి గంగాధర్, పోలిమేర చిన్నారావు, కోట్యాడ భాస్కరరావు, శ్రీనాథు జగ్గారావు, కుదర నాగేశ్వరరావు, కోట్ని శ్రీరామ్మూర్తి, సమ్మంగి జగన్, పాము వెంకట్రావు, కాతా వెంకటరమణ, సయ్యపురెడ్డి సత్తిబాబు, పడాల అప్పలనాయుడు, కరణం రాము పాల్గొన్నారు.



తామరంలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న హరిబాబు

మాకవరపాలెం: పేదల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ చేసిన కృషి ఎనలేనిదని తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని తామరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి

నూతన భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



పశువైద్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్, తదితరులు

మాకవరపాలెం: వచ్చే ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ప్రజలు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ కోరారు. వజ్రగడలో రూ.1.8 కోట్లతో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, పశువైద్య కేంద్రంతోపాటు కమ్యూనిటీ భవనాలకు సర్పంచ్ కాళ్ల వెంకట గౌరీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కండెల్లి అచ్చియ్యమ్మలతో కలసి మంగళవారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలోనూ రూ.కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పలు సమస్యలను సైతం పరిష్కరించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా అభివృద్ధి చేసి చూపించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెట్ల భద్రాచలం, పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, నాయకులు కాళ్ల త్రినాథ్, మూకల బాలకృష్ణ, ఎంపీడీవో చంద్రరావు, ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి, పీఆర్ జేఈ వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఎజెండాలోని అంశాలకు కౌన్సిల్ ఆమోదం

చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి




సమావేశానికి హాజరైన అధికారపక్ష కౌన్సిలర్లు

నర్సీపట్నం: చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి పాలకపక్ష కౌన్సిలర్లు హాజరు కాగా, టీడీపీ వారు గైర్హాజరయ్యారు. ఎజెండాలోని అంశాలను అధికారులు కౌన్సిల్ ముందుంచారు. సాధారణ నిధుల నుంచి సిబ్బంది జీతాలు ఇచ్చేందుకు, 14, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు సీఎఫ్ఎంఎస్‌లో కాకుండా పీఎఫ్ఎంఎస్‌లో పెట్టాలని ప్రభుత్వం నిర్దేశించిన అంశాలతోపాటు మరో ఎనిమిది అంశాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేశామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. అత్యవసర సమావేశానికి టీడీపీ కౌన్సిలర్లు రాకపోవటం దురదృష్టకరమని 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి పేర్కొన్నారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చొరవతో ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు నిధులు, సిబ్బంది జీతాలకు సంబంధించి నిర్ణయంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉన్నారన్నారు. దీనికి టీడీపీ కౌన్సిలర్లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కమిషనర్ రవిబాబు కల్పించుకుని అన్ని పార్టీల కౌన్సిలర్లకు సమాచారమిచ్చామన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం



సూదివలస శిబిరంలో మందుల పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి నాగలక్ష్మి



వైద్యం చేస్తున్న ప్రత్యేక వైద్యురాలు స్మృతి

కె.కోటపాడు: పేదలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి అన్నారు. మంగళవారం సూదివలసలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. లంకవానిపాలెం పీహెచ్‌సీ డాక్టరు శైలజ, ఆప్తాలమిస్టు రాజీవ్, ఆర్థోపెడిక్ నందకిశోర్ 187 మందిని పరీక్షించారు. ఎంపీడీవో అప్పలరాజు, సర్పంచ్ ఆదిరెడ్డి సన్యాసినాయుడు, ఎంపీటీసీ వర్రి రాము నాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

రావికమతం: జగనన్న ఆరోగ్య సురక్ష -2 శిబిరంలో భాగంగా మంగళవారం తట్టబందలో చోడవరం సీహెచ్‌సీ గైనికాలజిస్టు స్మృతి, ప్రత్యేక వైద్యుడు మల్లికార్జునరావు, రావికమతం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాస్ 436 మంది రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. రావికమతం పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: అవురువాడ వీరనారాయణంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ మంగళవారం ప్రారంభించారు. సచివాలయం పరిధిలో 365 మందిని వైద్యులు సంతోష్‌కుమార్, నరేశ్, కె.ఎం. నాయుడు పరీక్షించారు. ఆప్తాలమిక్ సహాయకురాలు నాగలక్ష్మి కంటి రోగులను పరీక్షించి నలుగురికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈవోపీఆర్డీ మీనాకుమారి, సర్పంచ్ కిముడు మోదహైందవ గుప్తేశ్వరి, మాజీ సర్పంచ్ కిముడు కోటి, ఎంపీటీసీ చదల కృష్ణందొర, నాయకుడు తంటపురెడ్డి బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌తో సంపూర్ణ హక్కులు

23 మందికి పత్రాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం బూడి



రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి



రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్



లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు అందిస్తున్న నాయకులు

దేవరాపల్లి: జగనన్న కాలనీల్లో ఇంటి పట్టాలు పొందిన అక్కచెల్లెమ్మల పేరిట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉచితంగా స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా సంపూర్ణ హక్కులు సమకూరాయని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం ఎ. కొత్తపల్లిలో 23 మందికి ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో సొంతిళ్లు లేని నిరుపేదలకు లక్షలాది రూపాయలు విలువ చేసే ఇంటి స్థలాలను ఉచితంగా అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. అవినీతి, వివక్షకు తావు లేకుండా అర్హులందరికీ ఇంటి స్థలాలతోపాటు హౌసింగ్ స్కీమ్ మంజూరు చేసి పేదల సొంతింటి కల నెరవేర్చారన్నారు. పక్కా ఇంటిని సమకూర్చి వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా జగనన్న కాలనీల్లో శరవేగంగా ఇళ్ల నిర్మిస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, ఉప సర్పంచ్ పందూరు సరువునాయుడు, వీఆర్వో దేముడమ్మ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నెరవేరిన పేదల సొంతింటి కల

మాకవరపాలెం: జగనన్న కాలనీలతో పేదల సొంతింటి కల నెరవేరిందని వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం అన్నారు. తామరం సచివాలయంలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లతరబడి సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న వారికి జగనన్న ప్రభుత్వంలో సొంతింటి కల సాకారం అయిందన్నారు. కార్యక్రమంలో తూర్పుకాపు సంఘ అధ్యక్షుడు హరిబాబు, పంచాయతీ కార్యదర్శి బాలదొర పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలో రెండు పంచాయతీల్లో 105 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గొలుగొండలో సర్పంచ్ కసపల్లి బుజ్జి, ఎంపీటీసీ చినపాప, రావణాపల్లిలో చోద్యం సహకార బ్యాంక్ చైర్మన్ పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ వీటిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మాజీ ఎంపీటీసీ ఈశ్వరరావు, వీఆర్వో రాజుబాబు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ముకుందపురంలో జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను సర్పంచ్ కర్రి గణేష్ మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ముకుందపురం, వంటర్లపాలెం, గ్రామాల యువకులకు, మహిళలకు ఆట సామగ్రి పంపిణీ చేశారు. క్రికెట్ కిట్లు, క్యారమ్ బోర్డులు, వాలీబాల్, చెస్ బోర్డులు అందజేశారు. ఎంపీటీసీ సభ్యురాలు దండి నాగరత్నం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మతల్లి పండగ



తప్పెటగుళ్ల ప్రదర్శన తిలకిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

చీడికాడ: జేబీపురంలో గంగమ్మతల్లి గోవ(పండగ) పండగ ఘనంగా జరిగింది. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన తప్పెటగుళ్ల ప్రదర్శనను ఆయన తిలకించారు. వారిని ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయమందించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

నేడు పార్టీ కార్యకర్తల సమావేశం

కె.కోటపాడు: మండల కేంద్రంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరవుతారన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొనాలని కోరారు.

ఎన్నికల విధులపై అవగాహన



ఎన్నికల అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో జయరాం



ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న డ్వాక్రా మహిళలు

నర్సీపట్నం: స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల విధులపై నియోజకవర్గ నోడల్ ఆఫీసర్లకు ఆర్డీవో హెచ్.వి.జయరాం, డీఎస్పీ మోహన్, ఏఈఆర్వోలు, సెక్టోరియల్, పోలీసు సెక్టోరియల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలన్నారు. ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా స్వేచ్ఛయుత వాతావరణాన్ని కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న ఘర్షణలు, ప్రలోభాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. అనంతరం ఎన్నికల అధికారులతో ఆర్డీవో ప్రతిజ్ఞ చేయించారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు, సీఐలు అప్పన్న, హరి పాల్గొన్నారు.

రోలుగుంట: నిజాయితీగా ఓటేద్దాం... మంచి పాలకుడికి అవకాశం ఇద్దాం అని వెలుగు గ్రామ, క్లస్టర్ల స్థాయి సామాజిక కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో మంగళవారం వెలుగు ఏపీఎం సాధన ఓటు హక్కు అర్హత, నమోదు, వినియోగంపై అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిపై వివరించారు. సామాజిక కార్యకర్తలు పరమేష్, భవాని, పద్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నాతవరం: సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం నాతవరంలో ఓటు ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించి, ప్రధాన కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. మండల సమాఖ్య మండల శాఖ అధ్యక్షురాలు పోలుపర్తి రాధ, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తీర్థ మహోత్సవాలు



మాడుగుల రూరల్: దౌడు తీస్తున్న ఎడ్లు

బుచ్చెయ్యపేట: వడ్డాది నాల్గు రోడ్ల జంక్షన్‌లో మోదకొండమ్మ తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఇక్కడ మూడు రోజుల పాటు ఉత్సవం నిర్వహించనున్నారు. ఆలయ ధర్మకర్త దొండా గిరిబాబు కుటుంబ సభ్యులకు తొలి దర్శనం కల్పించారు. కొత్తూరు,వడ్డాదికి చెందిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మాడుగుల/మాడుగుల రూరల్: పట్టణంలోని అర్బన్ కాలనీలో అభయాంజనేయ స్వామి తీర్థం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర ఎడ్ల పరుగు పందెం, బిళ్లకర్ర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వీరవల్లి అగ్రహారంలో మోదమాంబ తీర్థం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పోటీలు నిర్వహించారు.